# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

మంగళ వారం 27, మే 2025


## ఘనంగా జాతీయ పైలట్ దినోత్సవం



**మంచిర్యాల ప్రతినిధి, మే 26(నినాదం న్యూస్):**
జాతీయ పైలట్ ల దినోత్సవం జిల్లా కేంద్రంలోని 108 కార్యాలయంలో అంబులెన్స్ పైలట్ లు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా 108 జిల్లా మేనేజర్ సంపత్ మాట్లాడుతూ పైలెట్లు అప్రమత్తంగా ఉండి ప్రమాదాల బారిన పడిన బాధితులను వెంటనే ఆసుపత్రిలో తరలిస్తూ అమూల్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. రక్తపు మడుగులో ఉన్న క్షతగాత్రులను చేతిలో తీసుకొని స్ట్రెచర్ పై వేసి ఆస్పత్రికి తరలించి వారి ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పైలట్లు దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## బెల్లి లలిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పొందుపరచాలి

### -మాజీ కార్పొరేటర్ మేక లలితా యాదవ్



**జవహర్ నగర్ మే 26 (నినాదం న్యూస్):**
తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన గొంతుకతో ఊరూరా తిరిగి ప్రత్యేక తెలంగాణ ఆవశ్యకతను ప్రజలకు వివరించి ఏకం చేసిన బెల్లి లలిత యాదవ్ చరిత్రను పాఠ్యపుస్తకాల్లో పొందుపరచాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ మేక లలితా యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ కార్పొరేటర్ లలిత యాదవ్ ఆధ్వర్యంలో బెల్లి లలిత యాదవ్ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం భువనగిరిలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లలిత యాదవ్ మాట్లాడుతూ ఆమె పాటలే తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసాయని సమైక్య పాలకులు జీర్ణించుకోలేక తెలంగాణ గాన కోయిల బెల్లిలలితను పొట్టన పెట్టుకున్నారని గుర్తు చేశారు. ఆమె విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోనాపూరి కవిత, రాజారాం యాదవ్, సురేష్ యాదవ్, వెన్నెల, సూర్య ప్రకాష్ ,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్డీవో 'సారూ.. ఇళ్ల పట్టాలు ఇవ్వండి'




**కోదాడ(రూరల్),మే 26(నినాదం న్యూస్):**
కోదాడ మండలం కాపుగల్లులో పేదలకు ఇళ్ల స్థలాల కోసం సర్వేనెంబర్ 142, సర్వేనెంబర్ 713లో ఏడు ఎకరాల 10 గుంటల భూమిని గత ప్రభుత్వం ల్యాండ్ ఎక్వేర్ 28 జూలై 1999 న నిరుపేదల కోసం ప్రభుత్వం కొనుగోలు చేసింది. ప్రభుత్వం కొనుగోలు చేసిన భూమిలో ఇళ్ల పట్టాలను జారీచేసి ఇళ్లు కట్టించాలని స్థానిక గుడిసె వాసులు సోమవారం ఆర్డీఓ సూర్య నారాయణకు వినతిపత్రం అందజేశారు. తాము నిరుపేదలమని, ఆ భూమిలో తాత్కాలికంగా రేకులు వేసుకొని నివాసాలు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అధికారులు తమకు ఇళ్ల స్థలాలు అప్పగించాలని వారు కోరారు.

## గురుకులాలు ఎత్తివేయడం

## పేద విద్యార్థులకు చదువును దూరం చేయడమే

### -యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎం చంద్రకాంత్

కుత్బుల్లాపూర్, మే 26
(నినాదం న్యూస్):



తెలంగాణ రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలలు ఎత్తివేయాలనే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకొవాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూరాష్ట్రంలో గురుకులాలు ద్వారా వేలాది మంది పేద విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది.కార్పొరేట్, ప్రవేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయి.ఇటువంటి కాలేజీ మూసివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువును దూరం చేయడమే అవుతుంది.ఈ నిర్ణయం పై ముఖ్య మంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ గురుకుల కళాశాలలో సంవత్సరాల పాటు పని చేస్తున్న వందల మంది ఏ సి్యోగులను తొలగించడం సరికాదని వారి సేవలను ప్రభుత్వం గుర్తించాలని ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కోనసాగించాలని పత్రికా ప్రకటనలో కోరారు. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని చంద్రకాంత్ ప్రకటనలో వివరించారు.

# ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



**మంచిర్యాల ప్రతినిధి, మే 26(నినాదం న్యూస్ ):**
ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు శ్రీనివాసరావు, హరికృష్ణ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. నెన్నెల మండలం నర్వాయిపేట గ్రామానికి చెందిన జాడిశంకర్ మండలంలోని మెట్పల్లి శివారులో తనకు గల పట్టా భూమి వేరొకరి పేరిట చూపుతోందని, సవరించి తన పేరిట మార్పు చేసి పట్టా పాసు పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. హాజీపూర్ మండలం ముల్కల్ల గ్రామానికి చెందిన బోయిన రవీందర్, నెన్నెల మండలం మెట్పల్లి గ్రామానికి చెందిన దుగుట రాజేశ్వరి తమ ప్రాంతంలో మీ-సేవ కేంద్రం లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మీ-సేవా కేంద్రం ఏర్పాటు చేసేందుకు అనుమతి మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జన్నారం మండలం ఇంధన్పల్లి గ్రామానికి చెందిన లసెట్టి గంగవ్వ గ్రామ శివారులో తనకు గల భూమికి సంబంధించి హద్దులు నిర్ధారించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామపంచాయతీ నాయక్ గూడెంకు చెందిన మంగ శారద తనకు గ్రామ శివారులో ఉన్న భూమి రాళ్లవాగు ఎడమ కాలువలో పోయిందని, నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం కొండపేట గ్రామానికి చెందిన అలం మహేందర్ తనకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం క్రింద బోరు, మోటార్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 32 దరఖాస్తులు వచ్చాయని, అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోడు రైతులను ఫారెస్ట్ అధికారులు అడ్డుకోవడం అన్యాయం

### డా.పాల్వాయి హరీష్ బాబు, సిర్పూర్ ఎమ్మెల్యే



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, మే 26(నినాదం న్యూస్):**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికల్ పేట మండలంలోని జైహింద్ పూర్ శివారులో సోమవారం ఫారెస్ట్ అధికారులు పోడు భూములను దున్ని చెట్లు నాటే కార్యక్రమం మొదలు పెడుతున్నారనే విషయం తెలుసుకుని సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోడు రైతులతో మాట్లాడుతూ కొత్తగా అటవీ భూమిని ఆక్రమించవద్దని హితవు పలికారు. అలాగే పోడు రైతులను ఇబ్బంది పెట్టి వారి జీవనోపాధికి అంతరాయం కలిగించవద్దని ఫారెస్ట్ అధికారులకు సూచించారు.రెండు రోజుల క్రితం అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఈ సంవత్సరం ఫారెస్ట్ ల్యాండ్ రిట్రీవల్ పేరిట పోడు భూముల్లో చెట్లు నాటేది లేదని ఫారెస్ట్ అధికారులకు మంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని, దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పోడు రైతులు ఎవరూ అధైర్య పడదని వారికి అండగా నిలిచి సాగుబడికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

### -పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలి



**చెన్నూర్ మే 26 (నినాదం న్యూస్):**
జైపూర్ మండలం లోని 63 హైవే నుండి నర్వ మొదలుకొని మిట్టపల్లి వరకు 2కోట్ల నిధులతో బిటి రోడ్ కు శంకుస్థాపన చేసిన చెన్నూర్ శాసనసభ్యులు వివేక్ వెంకటస్వామి అనంతరం చెన్నూర్ నియోజకవర్గ అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జైపూర్ మండలంలోని ఎస్టీపీపీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తో కలిసి సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చెన్నూర్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపైన సమీక్ష నిర్వహించిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పెండింగ్ లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి...

## స.హ.చ 2005 నియోజకవర్గ సంయుక్త కార్యదర్శిగా చిలక సైదులు



**కుత్బుల్లాపూర్, మే 26 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న 12 గురుకుల ఇంటర్మీడ ియట్ కళాశాలలు ఎత్తివేయాలనే నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకొవాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తోంది.ఈ సందర్భంగా యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ పత్రికా ప్రకటన ద్వారా మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకులాలు ద్వారా వేలాది మంది పేద విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది.కార్పొరేట్, ప్రవేట్ కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో ఈ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయి.ఇటువంటి కాలేజీ లను మూసివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువును దూరం చేయడమే అవుతుంది.ఈ నిర్ణయం పై ముఖ్య మంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ గురుకుల కళాశాలలో సంవత్సరాల పాటు పని చేస్తున్న వందల మంది ఏ సి టి ఉ ద్యోగులను తొలగించడం సరికాదని వారి సేవలను ప్రభుత్వం గుర్తించాల ని ఈ నిర్ణయం ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోని ఈ గురుకులాలను కోనసాగించాలని పత్రికా ప్రకటనలో కోరారు. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవా లని ఆయన సూచించారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేనిపక్షంలో యుఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని చంద్రకాంత్ ప్రకటనలో వివరించారు.

## మేము సైతం నీలం కోసం



**పటాన్ చెరు మే 26 (నినాదం న్యూస్):**
సిఎం రేవంత్ రెడ్డి బాటలో పయనిస్తున్న మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధుకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా యువత మేము సైతం నీలం కు తోడుగా అంటూ ముందుకు వచ్చింది.సామాజిక న్యాయం, బహుజనుల ఐక్యత కోసం పోరాటం చేస్తున్న నీలం మధుకు తాము తోడుంటామని 33 జిల్లాల యువకులు కదిలారు. కాంగ్రెస్ పార్టీ, నీలం మధు సేవలను విస్తృతంగా ప్రజా క్షేత్రంలో కి తీసుకుని వెళ్లేందుకు యువకులు స్వచ్ఛందంగా సన్నద్ధమవుతున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలతో పాటు 119 నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారిగా సోషల్ మీడియా టీంలు ఏర్పాటు చేస్తున్నారు.ఇప్పటికే 21 జిల్లాలలో నీలం మధు అభిమానులు జిల్లా సోషల్ మీడియా కమిటీలు ఏర్పాటు చేయగా సోమవారం మూడు జిల్లాలు సిద్దిపేట, సూర్యాపేట, కామారెడ్డి లకు చెందిన యువత నీలం మధును మర్యాదపూర్వకంగా కలిశారు.బీసీల రిజర్వేషన్లతో పాటు ఎస్ సీ వర్గీకరణ కలను సాకారం చేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బాటలో నీలం మధు నడుస్తూ సామాజిక న్యాయం సాధించే దిశగా చేస్తున్న పోరాటాన్ని యువత స్వాగతించారు. రాష్ట్ర ప్రభుత్వానికి,నీలం మధు కి మద్దతు గా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో కమిటీలను ఏర్పాటు చేసి ప్రచారాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. తన మీద ప్రేమ అభిమానలతో రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ మీడియా టీంలు ఏర్పాటు చేస్తున్నందుకు నీలం మధు వారిని అభినందించారు.ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణలో పాలన కొనసాగిస్తున్న రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలను, కాంగ్రెస్ పార్టీ ఆశయాలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించే విధంగా కృషి చేయాలన్నారు.. ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తూ సేవ లలో సైతం మీరంతా పాలుపంచుకోవాలని కోరారు. ఎల్లప్పుడూ తన సంపూర్ణ మద్దతు మీకు ఉంటుందని భరోసా ఇచ్చారు. మహేష్, రంజిత్, అశోక్ ముదిరాజ్, సిద్దిపేట శేఖర్, సూర్యాపేట కరుణాకర్, కామారెడ్డి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ క్రీడలు ప్రారంభం

### -విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**కోదాడ,మే 26(నినాదం న్యూస్):**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్,బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు లామ్ దేవరాజ్ లు అన్నారు. కోదాడ పట్టణంలోని స్థానిక సీసీ రెడ్డి పాఠశాలలో కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలను వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాల్లో క్రీడ కోటాలో అవకాశాలు పొందవచ్చు అన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన పోటీలలో ప్రథమ స్థానంలో నల్గొండ జట్టు, ద్వితీయ స్థానంలో కోదాడ జట్టు, తృతీయ స్థానంలో హుజూర్నగర్ జట్టులు నిలిచాయి. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు మేమెంటోలతోపాటు మెడల్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు లామ్ దేవరాజు, కాంగ్రెస్ నాయకులు పిల్లుట్ల శ్రీను, దాత కందుల చంద్రశేఖర్, ఫాదర్ తుమ్మ జోసెఫ్ రెడ్డి, బొలిశెట్టి రాము, ఎబినేజర్, వినయ్ భాస్కర్, హేమంత్ సాయి, అర్జున్, గోపి, రామన్న, బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు...........

## ధ్రువీకరణ పత్రాల కోసం నిరీక్షణ..!!

**కోదాడ,మే 26(నినాదం న్యూస్):**
జనన మరణ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. సంబంధిత కార్యాలయ చుట్టూ తిరుగుతూ బర్త్, డెత్ సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జనన మరణ ధ్రువీకరణ పత్రాలపై అవగాహన లేమితో ప్రజలు రిజిస్టర్లలో నమోదు చేయించకపోవడంతో ఇలాంటి పరిస్థితి నెలకొంటుంది. ధ్రువీకరణ పత్రాలు అవసరమైనప్పుడు మాత్రం బాధలు తప్పడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాస్యులు అవగాహన లేమితో జనన మరణ రిజిస్టర్లలో పుట్టినప్పుడు మరణించినప్పుడు నమోదు చేయడం లేదు. ఆయా గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీల ద్వారా జనన రిజిస్టర్లలో నమోదు చేయాలి. అలాగే గ్రామంలో ఎవరైనా మరణిస్తే గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా పంచాయతీ కార్యదర్శి వివరాలు తెప్పించుకొని రిజిస్టర్ లో ఏ తేదీన మరణించారో నమోదు చేసుకుంటే ఇలాంటి ఇబ్బందులు ఉండవు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు పిల్లలు పుట్టినప్పుడు ఏ తేదీన పుట్టారు, ఇంటి వద్ద పుట్టారా? లేక ఆసుపత్రిలో పుట్టారా? అనే వివరాలను జనన రిజిస్టర్లు నమోదు చేయించాలి. అలాగే ఎవరైనా మరణిస్తే వారి వివరాలను మరణ రిజిస్టర్లునమోదు చేయించాలి. అయితే ప్రజలకు పుట్టిన వివరాలను మరణించిన వివరాలను గ్రామపంచాయతీలో ఉన్న జననం మరణ రిజిస్టర్లలో నమోదు చేయించకపోవడంతో అవసరమైనప్పుడు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులకు పుట్టిన తేదీ సర్టిఫికెట్ కోసం కొన్ని సందర్భాల్లో గ్రామ పంచాయతీ ద్వారా తీసుకోలేని పరిస్థితి ఉంది. అలాంటప్పుడు మీ సేవ ద్వారా ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల ధ్రువీకరణతో పుట్టిన తేదీ కోసం రెవెన్యూ అధికారులకు దరఖాస్తు చేసు కోవాల్సి వస్తుంది. అలాగే ఆస్తుల మార్పిడి కోసం తండ్రి మరణిస్తే అతని లీగలేర్ (ఫ్యామిలీ మెంబర్స్) సర్టిఫికెట్ కోసం సంబంధిత వ్యక్తి యొక్క మరణ ధ్రువీకరణ పత్రం అవసరం అవుతుంది. అలాంటి సందర్భంలో మీ సేవ ద్వారా ఇద్దరు ప్రభుత్వం ఉద్యోగుల ధ్రువీకరణ తో ఆర్డీవోకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ ఉద్యోగుల సంతకాల కోసం గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగు లు తెలిసినవారు స్థానికంగా ఉండి సంతకాలు చేసేందుకు సందేహించడం లేదు. కానీ చాలామంది ప్రభుత్వ ఉద్యోగులు తమకు ఎందుకులే అంటూ సంతకం చేయలేక దాటవేస్తూ ఉండడంతో సంతకం కోసం తిరగరానిచోట తిరుగుతున్నారు. పుట్టిన తేదీ మరణించిన తేదీల సర్టిఫికెట్ల కోసం, మీసేవ దరఖాస్తు చేసుకునేందుకు కొంత రుసుము సైతం చెల్లించాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాలలో అత్యవసరమైనప్పుడు ప్రజలు నిస్సహాయ స్థితిలో దళారుల ద్వారా అధికారులను ఆశ్రయించి ఎంతో కొంత ముట్టజెప్పి ధ్రువీకరణ పత్రం తీసుకోవాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితి నీ అధిగమించాలంటే ఆయా గ్రామాలలో అంగన్వాడీ టీచర్ల ద్వారా గ్రామపంచాయతీ సిబ్బంది పిల్లల పుట్టిన వివరాలను ఎప్పటికప్పుడు తెప్పించుకొని రిజిస్టర్లో నమోదు చేయించుకోవాలి. అలాగే గ్రామంలో ఎవరైనా మరణిస్తే గ్రామపంచాయతీ సిబ్బంది ద్వారా వివరాలు తెప్పించుకొని ఏ తేదీన మరణించాడో ఆ వివరాలను జననం మనల్ని రిజిస్టర్లో నమోదు చేయిస్తే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ విషయంపై ఫోకస్ చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని పలువురు కోరుతున్నారు.